టూరిజం పేరుతో గ్రామాన్ని నాశనం చేస్తే సహించం

డాక్టర్ రామకృష్ణ భారత్ ఆదివాసీ పార్టీ

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి నుండి తాడిగూడ గ్రామం జలపాతం వరకు కేంద్ర పర్యాటక శాఖ నిధులు నుండి రోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతుంది అందులో భాగంగా అనంతగిరి పెద్దురు గ్రామం సర్వం కొల్పేయే ప్రమాదం ఉంది, పంచాయతీ రోడ్డు కు అదనంగా విస్తీర్ణం చేయాలిస్తే సుమారుగా వైఎస్ఆర్ విగ్రహం నుండి పెద్దురు పోతురాజు స్వామి గుడివరకు అనేకమంది ఆదివాసీకుటుంబాలు వారి స్వగృహాలు కోల్పోనున్నారు తక్షణమే రోడ్డు విస్తరణ పనులు విరామించుకోవాలి, పి.సా.చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానం లేకుండా గ్రామస్థులు ఒప్పుకోకుండా ఏవిదంగా నిర్ణయలు తీసుకున్నారు,తక్షణమే ఉపసహారణ చేసుకోకుంటే, పెద్దఎత్తున ఆందోళన చెప్పడ్తామని, నిరాహార దీక్షలు చెప్పడ్తామని, ఈరోజు జిల్లా కలెక్టర్, పిఓకి వినతి పత్రం అందించడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎక్స్ ఎంపిటిసి, మొస్య జోగులు, ఎక్స్ సర్పంచ్ దండుసేన రవణమ్మ,, ప్రధాని సోమ్రా, మహాదేవ్, గంగరాజు, కించెయి రామకృష్ణ,మధు, రాంనాయుడు, దనేశ్వరరావు, రామూర్తి, దొంబు, అప్పన్న, శ్యాంమాస్టర్, ప్రధాని రామకృష్ణ, సిరాగాం గురునాద్ గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని కించుమండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానించన్నుట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గెన్ను తెలిపారు పాఠశాలలో వసతితో కూడిన విద్యను అందిస్తామని చెప్పారు మూడు నుంచి తొమ్మిది వరకు ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నామని అన్నారు. మూడులో 40 నాలుగులో 40, అయిదులో 36. రులో 25, ఏడులో 10, ఎనిమిదిలో 10 తొమ్మిదిలో 10సీటు ఖాళీగా ఉన్నాయన్నారు ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించి ఉన్నత విద్యకు తోడ్పాటునిచ్చుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులు విద్యతోపాటు వివిధ రంగాలలో రాణించాలి

మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యార్థులు విద్యతోపాటు డిబేట్, డ్రాయింగ్, క్రీడలు, రంగవల్లులు, యోగ, మార్షల్ ఆర్ట్స్, వకృత్వ తదితర అన్ని రంగాలలో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈ పోటీల ముగిపు కార్యక్రమనికి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవింద్ తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీలు, క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్య దశ నుంచే పిల్లలు విద్యతోపాటు వివిధ రంగాలలో నైపుణ్యతను పెంపొందించుకొని భవిష్యత్తును బంగారు బాట చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ క్రీడలు, ముగ్గులు, మార్షల్ ఆర్ట్స్, డిబేట్, వకృత్వ పోటీలలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచాలన్నారు. విద్యార్థి దశలోనే మంచి రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో స్థిరపడేందుకు కృషి చేయాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భావితరాలకు బాసటగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్. ఇన్ స్ట్రక్టర్ బాకూరు పాండు రాజు, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర-జి.మాడుగుల : శాఖా గ్రంథాలయములో సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం అయినది. ఈ సమ్మర్ క్యాంపు నకు ప్రతీ రోజు. హాజరు అయిన విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, ఎస్సెయ్ రైటింగ్ తదితర అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎంప్లాయ్ జర్రా బాలసుబ్రమణ్యం, ఎస్.సత్యవతి, వి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి బారీ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : టీ2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికారం విజయ కేతనం ఎగుర వేసిన ఎన్‌డిఏ కూటమి టీడీపీ జనసేన బిజెపి కూటమి గెలుపు పట్ల గ్రామాల్లో యువత శుక్రవారం విజయోత్సవాలు జరుపుకున్నారు. మండలంలోని శ్రీరామగిరి చొక్కనపల్లి సీతంపేట తదితర గ్రామాల్లో పార్టీల శ్రేణులు కార్యకర్తలు నాయకులు ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ టిడిపి నాయకులు కోడిసెలా దుర్గారావు నల్లారపు సత్యనారాయణ మాట్లాడారు. ఏడు కోట్ల ఆంధ్రప్రజల విజయం ఈ కూటమి గెలుపు అని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెడత్తామని పేర్కొన్నారు. కూటమి అఖండ విజయం పట్ల నాయకులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు బాగుల అంజన్‌రావు పెట్టా వెంకన్నబాబు అప్పారావు పి మణికంఠ రాజారెడ్డీ నాగు పెట్టా నాగేంద్రబాబు బట్టి వెంకటేశ్వర్లు(పుల్లు) పి సతీష్ గుండెపూడి కృష్ణ మనోజ్ శ్రావణ్ ఎన్ నవీన్ పోశి కార్యకర్తలు శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు. కల్లునూరు చొక్కనపల్లి శ్రీరామగిరి మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్ల జనసైనికులుశ్రీరామగిరి ఇరు పార్టీల యూత్ అభిమానులు పాల్గొన్నారు.

చొప్పకొండ గ్రామంలో కూటమి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర-దేవీపట్నం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం చెప్పకోండ గ్రామంలో కూటమి విజయోత్స వాల్లో భాగంగా చొప్పకొండ మాజీ సర్పంచ్ కోండ్ల బొజ్జిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముచ్చి త్రిమూర్తులు ప్రధాన కార్యదర్శి మట్ట మెహర్ బాబా గౌడ్ రాష్ట్ర నాయకులు జె ఎస్ నగేష్ తెలుగు యువత అధ్యక్షులు లంక హరిచంద్రుడు దేవీపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు గేదెల పెద్ద సుబ్బారావు నాయకులు మన్నేపల్లి కనకం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పెద్దనూతులు చౌదరి చిన్న సుబ్బారావు సత్యం రాజు కామారపు పోసిరెడ్డి ఇల్లా సత్యనారాయణ రెడ్డి కత్తుల పండు రెడ్డి ఈతపల్లి సుబ్బారెడ్డి సాదల అంబేద్కర్ రెడ్డి చెదల శ్రీనివాస్ రెడ్డి కోండ్ల అబ్బాయ్ రెడ్డి బాలసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ జాతర విజయవంతం చేయండి

- భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు - 5 రోజులు భారీ వాహనాలు నిషేధం
- కలెక్టర్ ఎం. విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ఈనెల 9,10, 11 తేదీలలో నిర్వహించ నున్న ఉత్తరాంధ్రా ఇలవేల్పు, గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ జాతరను విజవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అమ్మవారి ఘటాలు శతకం పట్టుకు తరలింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, విద్యుతు సదుపాయాలు, భోజన వసతి సౌకర్యాలు ఏర్పాట్లు, వైద్య సేవలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తాగునీటి సమస్య లేకుండా మంచి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచించారు. క్లోరినేషన్ చేసిన మంచినీటిని సరఫరా చేయాలని చెప్పారు. వంటగ్యాస్ సమస్య లేకుండా వినియోగ దారులకు గ్యాస్ సరఫరా చేయాలని చెప్పారు. జాతర సంద్భంగా అదనపు సిబ్బందిని నియమించి మెరుగైన పారిశుద్ధ్యపు పనులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులకు చెప్పారు.

భారీ వాహనాలు నిషేధం... జాతర సమయంలో భారీ వాహనాలు ఘాట్రోడ్డులో ప్రయాణం నిషేదించామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. నాల్గుగైదు రోజులు భారీ వాహనాలను అనుమతించ వద్దని పోలీసు, రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి రవాణా చేయకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్టిఓ అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 750 మంది పోలీసులతో పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆలయం వద్ద, శతకం పట్టు, సినిమాహాలు సెంటర్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూమ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

వాహనాల పార్కింగ్... ఉత్సావాలకు వచ్చే భక్తుల వాహనాలకు మూడు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు. విశాపట్నం నుండి పచ్చే వాహనాలకు స్థానిక ఎంపిడి ఓ కార్యాలయంలో సమీపంలోను, చింతపల్లి, జి. మాడుగుల మార్గంలో వచ్చే వాహనాలకు స్థానిక సెంటాన్స్ స్కూలు సమీపంలోను, అరకు వ్యాలీ, పెదబయలు మార్గంలో వచ్చే వాహనాలకు తలారి సింగ్లోను పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి, డి.ఆర్. ఓ, పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ విశ్వామిత్ర, గిరిజన సంక్షేమశాఖ ఇఇ డి.వి.ఆర్. ఎం.రాజు, డి.డి.ఐ. కొండలరావు, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ.లీలా కుమార్, రహదారులు భవనాలశాఖ ఇఇ బాల సుందరబాబు, పలువురు జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ అధ్యక్ష కె.రామారావు, సెక్రటరీలు టి.ప్రసాదనాయుడు, వై.శ్రీను, కె. రమణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి-ప్రాణాలు కాపాడండి

- సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పాడేరు పట్టణంలో రక్తదానం చేయాలన్న ఆసక్తి గల ప్రజలు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో రక్తం లభించక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్న విషయం దృష్టిలో పెట్టుకుని ఈ నెల 9,10,11 తేదీల్లో జరగనున్న మోదకొండమ్మ పండుగ సమయంలో పాడేరు సబ్ కలెక్టర్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని సబ్ కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గల గిరిజన సముదాయాలలో రక్త కొరతల సమస్య పరిష్కారంకై రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ శిబిరం జూన్ 09 నుండి మే 11 వరకు పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ప్రతి ఏటా మన ప్రాంతంలో రక్త కొరత వలన అత్యవసర వైద్య సేవలు ప్రభావితమవుతున్నాయని, . మోదకొండమ్మ పండుగ సమయంలో ప్రజా సముదాయం ఒక్కటిగా చేరి గొప్పగా వేడుకలను జరుపుకుంటున్న సమయంలో, జీవనదానం అందించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదని ఆమె చెప్పారు. మరిన్ని వివరాలకు 94409 33450 నంబరుకు సంప్రదించాలని ఆమె సూచించారు.

విద్యుదాఘాతంతో మూగజీవాల మృత్యువాత

ఎటపాక : విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ దగ్గర ఏర్పాటు చేసిన ఎర్త్ వైర్ తగిలి ఐదు గేదెలు మృత్యువాత పడిన ఘటన యటపాక మండలం కొల్లుగూడెం వద్ద చోటుచేసుకుంది.బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన గార్లపాటి రామారావు కి చెందిన రెండు పెద్ద గేదెలు, గార్లపాటి శ్రావణికి చెందిన ఒక పెద్ద గేదె, అదే గ్రామానికీ చెందిన ఒక పెద్ద గేదె, ఒక చిన్న గేదె శుక్రవారం ఉదయం యాజమానుల ఇండ్ల నుంచి మేతకు బయటకు వెళ్ళాయి. ఈ క్రమంలో కొల్లుగూడెం వద్ద ట్రాన్స్ఫార్మర్ కి ఏర్పాటు చేసిన ఎర్త్ బిట్ తగిలి మృత్యువాత పడ్డాయి. కాగా సమాచారం అందుకొని ఘటనా స్థలికి చేరుకున్న విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాజ్ కపూర్ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన "విజన్"తో మాట్లాడుతూ ఈ ఘటన విషయంలో తమ శాఖా పరంగా విద్యుత్ ప్రసరణ కి సంభందించి టాంజెస్ట్ టెస్టింగ్ చేస్తామన్నారు. ఇలావుంటే మాట్లాడుతూ ఒక్కో పెద్ద గేదె రూ. లక్షా 20 వేల నుంచి లక్షా 50 వేల వరకూ అలాగే చిన్న గేదె విలువ రూ.60 వేల నుంచి రూ.70 వేల విలువ ఉంటాయని వాపోయారు. తమ కుటుంబాలకు ఆర్థిక ఆదరువైన గేదెల మృతి తో ఎంతో నష్టం వాటిల్లిందని తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

ప్రతిష్ఠాత్మకంగా ప్రిజం-10 ప్రాజెక్ట్ అమలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ప్రిజం-10 ప్రాజెక్టును పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి కమిటీ జిల్లాకు శుక్రవారం విచ్చేసింది. క్షేత్రస్థాయిలో అమలుచేస్తున్న పరిస్థితిని కమిటీ పరిశీలిస్తుంది. కమిటీ సభ్యులుగా డిఓపిటీ డైరెక్టర్ మెలాయ్ శాన్యాల్, బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ(సిపిడి) సుదర్శన్ భగత్ జిల్లాకు చేరుకున్నారు. శనివారం గ్రామాల్లో పర్యటించనున్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాలో ప్రిజమ్ -10 ప్రాజెక్ట్ అమలు, ఆవశ్యకత, పురోగతి విధానాన్ని వివరించారు. గిరిజన గ్రామాల్లో రక్త హీనత పై అవగాహన, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందేవిధంగా చేపట్టిన చర్యలపై స్పష్టంగా తెలియజేసారు. మహిళలకు గర్భం దాల్చిన నుంచి ప్రసవం వరకు సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, డిఆర్‌డిఏ, ఐసిడిఎస్‌లతోపాటు ఒక దత్తత అధికారితో ఎనీమియా యాక్షన్ కమిటీ నియమించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్త హీనత లోపం నియంత్రణకు దృష్టి సారించామని చెప్పారు. ప్రిజం-10 కార్యక్రమం ద్వారా మాతా, శిశు మరణాలు నియంత్రణకు ప్రతిష్ఠాత్మ కంగా తీసుకుని లక్ష్యసాధన దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా పది సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులు మృత్యువాత పడకూడదనే ధ్యేయంతో ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తున్నామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, ఇప్పటికే మంచి మార్పులు గమనించామని, రానున్న రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించగలమని ఆయన చెప్పారు.

ఈ పోస్టు ద్వారా అభినందనలు తెలియజేయవచ్చు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన నాయకులకు ఈ పోస్ట్ సర్వీసు ద్వారా అభినందనలు తెలిపేందుకు, తపాల శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ రెడ్డి బాబురావు శుక్రవారం తెలిపారు.ప్రజలు, అభిమానులు పది రూపాయల రుసుము చెల్లించి సమీపంలోని తపాలా కార్యాలయంలో ఈ పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు తెలియచేయవచ్చు. ఇలా పంపించిన సందేశాలు నేరు గా నేతలకు వెళ్తాయి. కావున ఈ అవకాశం వినియోగించు కోవాలనే తపాల శాఖ నుంచి కోరుచున్నామన్నారు.

బెలగాం : 2014 సార్వత్రిక ఎన్నికలలో విజేతలుగా నిలిచిన నాయకులకు ఈ పోస్ట్ సర్వీసు ద్వారా అభినందనలు తెలిపేందుకు తపాలా శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ రెడ్డి బాబురావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, అభిమానులు రూ. 10/- చెల్లించి సమీపంలోని తపాలా కార్యాలయంలో ఈ పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు తెలియచేయవచ్చని, ఇలా పంపించిన సందేశాలు నేరుగా నేతలకు వెళ్తాయని తెలిపారు. కావున ఈ అవకాశం వినియోగించుకోవాలని తపాలాశాఖ నుంచి కోరుతున్నామని తెలిపారు.

జ్వరాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం/బెలగాం : జ్వరాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి.జగన్‌మోహనరావు ఆదేశించారు. మారు మూల గిరిజన గ్రామం ఎస్. కలిగొట్టు గ్రామంలో వైద్య సిబ్బంది చేపట్టిన ఫీవర్ సర్వే, దోమల నియంత్రణ చర్యలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అక్కడ జ్వర లక్షణాలతో ఉన్నవారికి, కాంటాక్ట్స్‌కు సేకరించిన రక్తపూతల స్లైడ్లను, ఆర్డిటి పరీక్షలు పరిశీలించారు. రక్తపూతలను తాడికొండ ఆరోగ్య కేంద్రానికి వెంటనే అందజేసి జ్వర నిర్ధారణ జరపాలని ఆదేశించారు. గ్రామంలో చికిత్స పొందుతున్న ఇద్దరు జ్వర పీడుతులను డిఎంఓ గృహ సందర్శన చేసి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. అనంతరం గ్రామంలో చేపట్టిన దోమల నియంత్రణ చర్యలో బాగంగా దోమల లార్వా నిరోధక ఎఎల్ఓ స్ప్రేయింగ్ పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. సకాలంలో జ్వరాలను గుర్తించాలని, నిరంతర పర్యవేక్షణ ఉంటూ ఎప్పటికప్పుడు దోమల నియంత్రణ చర్యలను చేపట్టాలన్నారు. అనంతరం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ వైద్యులతో సమీక్షించారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి, ప్రతీ రోజూ నిర్వహిస్తున్న జ్వర నిర్ధారణ పరీక్షలు అందులో మలేరియాగా గుర్తించిన వివరాలు పరిశీలించారు. అక్కడ మలేరియా లక్షణాలతో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో విబిడి కన్సల్టెంట్ జి. రామచంద్ర, సబ్ యూనిట్ అధికారి జె. మోహనరావు, సూపర్వైజర్ శ్రీనివాస్, ఎంటిఎస్ అప్పలనాయుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నందివానివలస గ్రామ సమీపంలో ఏనుగుల సంచారం

పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలో శుక్రవారం ఏనుగులు సంచరిస్తునాయి. కొమరాడ, జియ్యమ్మ వలస, మండలాల పరిధిలో సంచరించిన ఏనుగుల గుంపు మండలపరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలోని పంట పొలాల్లో శుక్రవారం సంచరించాయి. అయితే నందివానివలస గ్రామ పరిసర ప్రాంతాలల్లోని పంట పొలాల్లో సంచరిస్తుండడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు అరటి పంటలను పాడు చేస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పామాయిల్ తోటలోని మోటార్ పైపులను ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

బొబ్బిలి ఎమ్మెల్యేకు అభిమానుల అభినందనలు

విశాలాంధ్ర-సీతానగరం:బొబ్బిలి నియోజకవర్గ ఉమ్మడి పార్టీల తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందిన ఆర్‌విఎస్ కె.కె.రంగారావు (బేబీనాయన)ను పార్వతీపురం నియోజకవర్గంలోని పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం పురపాలక సంఘాలపరిధిలోఉన్న టిడిపి, జనసేన, బిజెపిప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు కార్యకర్తలు మహిళలు శ్రేయోభిలాషులు పెద్దఎత్తున తరలివెళ్లి కలిసి పుష్ప గుచ్చాలను అందజేస్తూ దుశ్శాలువాలు కప్పి అభినందనలు తెలియజేస్తున్నారు. గత మూడు రోజుల నుండి నిరంతరం బొబ్బిలి కోటకు వెళ్లి అభినందనలు తెలియజేస్తున్నారు. సీతానగరం మండలంలోని అన్ని గ్రామాల నుండి కోటకువెళ్లి ఆయనకు కలిసి అభినందనలు తెలియజేస్తూ మంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

మోడల్ స్కూల్ మిగులు సీట్లకు జూన్ 13న ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-కురుపాం : ఏపి మోడల్ స్కూల్‌లో మిగిలున్న 7,8, 9 తరగతులు సీట్లు భర్తీ చేయుటకు ప్రవేశ పరీక్ష 13/6/2024న స్కూల్ అవరణలో నిర్వహించనున్నట్లు కురుపాం ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మీ ప్రకటించారు. అర్హత, ఆశక్తిగల విద్యార్థులు తగిన పత్రాలతో 11/6/2024లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆమె కోరారు. మరిన్ని వివరాలకు పాఠశాల పనివేళలో సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయ సిబ్బంది శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లా కేంద్రంలోని బెలగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సాల్ట్ ఎఫ్ఎల్ఎన్-60 రోజుల మండల రిసోర్స్ పర్సన్స్‌కు ఇస్తున్న ట్రెనింగును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని గార పగడాలమ్మ తెలిపారు. ఈట్రెనింగ్ ద్వారా ప్రతి మండలము నుండి ముగ్గురు చొప్పున 45మంది మండల రిసోర్స్ పర్సన్స్‌కు రెండు రోజులపాటు శిక్షణ అందజేసినట్లు తెలిపారు. వీరందరూ ఒకటి, రెండవ తరగతులకు బోధించే మండలంలోని ఉపాధ్యాయులందరకు ట్రైనింగ్ ఇస్తారని, ఈట్రైనింగ్‌లో మండల రిసోర్స్ పర్సన్స్ అందరూ చక్కగా ట్రైనింగ్ తీసుకుని మండల టీచర్లందరికి మంచిగా ట్రైనింగ్ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పారు. ఈట్రైనింగ్‌లో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ బోను శ్రీనివాసరావు, ఏపీవోవైజ్ బి హరి ప్రసాద్, నలుగురు కెఆర్పిలు ఉన్నారు.

ఎన్నికలు విజయవంతం చేసిన అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పార్వతీపురం : సాధారణ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టరు నిశాంత్‌కుమార్ అన్నారు. సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్ష పాతంగా నిర్వహించడంలో పనిచేసిన, సహ 'రించిన అధికారులకు కలెక్టరు అభినందనలు తెలిపారు. గురువారం రాత్రి ఎన్నికల విధులలో పాల్గొన్న అధికార యంత్రాంగంను అభినందిస్తూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖతో సహా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసారని, వారికి శాఖాపరంగా, వ్యక్తిగతంగా అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేసారని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఈఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతిఉద్యోగికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రోజెక్టు అదికారి శుభం బన్సల్, జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, పార్వతీపురం ఆర్‌డిఓ కె. హేమలత, పాలకొండ ఆర్‌డిఓ వి.వి.రమణ, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా.ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షరోన్, జిల్లా అధికారులు, తహాశీల్లార్లు, మండల అభివృద్ధి అధికారులు, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ ఆరోగ్య సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

గిరిజన సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-బెలగాం : గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నియమితులై వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధి కోల్పోయిన 'ఆదివాసీ ఆరోగ్య' సిబ్బందిని (గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహంలో ఎఎన్ఎంలు) తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ "ఆదివాసీ ఆరోగ్య" సిబ్బంది లేక అనేక మంది గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నేత హోదాలో జిల్లా పర్యటనలో 'ఎర్రన్న గుడి'కి వచ్చిన సంధర్భంగా వినతిపత్రం అందజేశామని వారు గుర్తు చేశారు. అలాగే గిరిజన గురుకుల కళాశాలల్లో సీట్లు పెంచాలని కోరారు. కొమరాడ గిరిజన బాలుర గురుకుల పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని, గుమ్మలక్ష్మీపురంలో ప్రభుత్వ 'డైట్' కళాశాల, పార్వతీపురంలో గిరిజన గురుకుల డిగ్రీ, ఐటీఐ, మహిళా డిగ్రీ కళాశాలలు, గరుగుబిల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.

వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ

గరుగుబిల్లి/జెలగాం : గరుగుబిల్లి మండల కేంద్రంలో గల బిఆర్ అంబేద్కర్ గురుకుల వసతి గృహాల్లో స్ప్రేయింగ్ ను డాక్టర్ సంతోష్ కుమార్ పరిశీలించారు. దోమల మందు పిచికారీ చేయించారు. ఎసిఎం 5% రసాయనం తనిఖీ చేశారు. రాబోయే సీజన్ లో వసతి గృహ విద్యార్థులకు జ్వరాలు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు స్ప్రేయింగ్ దోహద పడుతుందన్నారు. హాస్టల్ లో అన్ని గదులు, టాయిలెట్ రూం లకు స్ప్రేయింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ సోకకుండా ఈ పిచికారీ చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఎం.ఎల్.హెచ్ పి వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రామక్రిష్ణ పాల్గొన్నారు.

అధికారులు అందరూ సహకరించాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం... కొత్త ప్రభుత్వం కొలువుదీరునున్న నేపథ్యంలో మండలంలోని సిపిఎం ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక తహసిల్దారును మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మీ సిపిఎం మండల కార్యదర్శి చిన్న బాబు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ మాట్లాడారు. కొత్త ప్రభుత్వం కొత్త అధికారులు ప్రజా స్వామ్య పద్ధతిలో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా అందరు సహకరించాలని కోరారు. మండల అభివృద్ధికి తమ సహకారం ఉండాలని అదే విధంగా అధికారులు ఈ ప్రాంత సమస్యలు అన్ని విధాలుగా పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆయనకు వివారించారు. దీనిపై తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఖచ్చితంగా అందరు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు పూనెమ్ సత్యనారాయణ చిన్నబాబు కారం సుందరయ్య తాతబాబు గుండెపూడి లక్ష్మనరావు కమ్మచిచ్చు సత్యనారయణ కూంజ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ముగిసిన వేసవివిజ్ఞాన శిబిరం

విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల కేంద్రంలోని శాఖాగ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవివిజ్ఞాన శిబిరం కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగముగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈమేరకు ఉయ్‌లవ్ రీడింగ్‌లో భాగముగా వ్యాకరణ పోటీలను నిర్వహించారు. అదేవిధంగా క్రీడాపోటీల్లో భాగంగా చదరంగం, క్యారంబోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. అదే విధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించామని ఈ సందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు కార్యక్రమంను నిర్వహించడం జరిగిందన్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

బాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మత్స్య మాడుగులమ్మ తల్లికి మొక్కు తీర్చుకున్న వడ్డాది శ్రీనివాసరావు

విశాలాంధ్ర-జి.మాడుగుల : శ్రీ మత్స్య మాడుగులమ్మ తల్లికి నెరవేరిన మొక్కు రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండి మంచి పరిపాలనందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో వెలసియున్న భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ మత్స్య మాడుగులమ్మ తల్లికి 108 కొబ్బరికాయలను మొక్కును తీర్చుకోవడం జరిగిందని వడ్డాది శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి ఆయన జైల్లో ఉన్నప్పుడు ఆయనకు బెయిల్ రావాలని అలాగే రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చి ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని మొక్కుకున్నానని ఆ కోరిక నాకు నెరవేరిందని అన్నారు. అలాగే రాష్ట్రంలో గెలిచిన 175 మంది ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ. పోటీ చేసిన వారు అందరూ గెలవాలని లేదు గెలుపు ఓటములు సహజమే. గెలిచిన ఎమ్మెల్యే హీరో కాదని ఓడిపోయిన అభ్యర్థి జీరో కాదని.. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించాలని కోరుకుంటూ ఆకాంక్షిస్తున్నన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం 16 ఎంపీ సీట్లు గెలవడం ఇప్పుడు భారత దేశం తెలుగు దేశం వైపు చూస్తుందని ఇప్పుడు పరిస్థితుల్లో చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ఒక లెజెండ్‌గా మారారని ఇప్పుడు రాష్ట్రానికి కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అధికారులకు స్వీట్లు పంపిణీ చేసిన నిడగల్లు మాజీ సర్పంచ్

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్రంలో టీడీపీ ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం, పార్వతీపురం, బొబ్బిలి నుండి టీడీపి నుండి పోటీచేసి ఎంఎల్ఏలుగా బోనెల విజయ్ చంద్ర, బేబినాయన విజయం సాధించడంతో మండల అధికారులకు నిడగల్లు మాజీ సర్పంచ్ గాజాపు మంగమ్మతాతబాబు స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం అన్ని వర్గాలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ఆయనతోపాటు

ఈ పోస్ట్ సర్వీస్ ద్వారా అభినందనలు

విశాలాంధ్ర-పార్వతీపురం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజేతలుగా గిలిచిన నాయకులకు ఈ పోస్ట్ సర్వీసు ద్వారా అభినందనలు తెలిపేందుకు తపాలశేఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ రెడ్డి బాబురావుశుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు, అభిమానులు పది రూపాయలుచెల్లించి సమీపంలోని తపాలా కార్యాలయం లో ఈ పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు తెలియచేయవచ్చున్నారు.ఇలా పంపించిన సందేశాలు నేరుగా నేతలకు వెళ్తాయన్నారు. కావున ఈఅవకాశంను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అంతర్ రాష్ట్ర రహదారికి అన్ని అవస్థలే

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వాల నిర్లక్ష్యం అంతర్రాష్ట్ర రహదారులకు శాపం అయింది. చింతపల్లి నుండి గూడెం కొత్త వీధి, దారకొండ, సీలేరు మీదుగా ఒరిస్సా తెలంగాణ లతోపాటు అంతర్ రాష్ట్రాలకు వెళ్లే ప్రధాన రహదారికి అన్నీ అవస్థలే. గడచిన కొన్నేళ్లుగా వివిధ ప్రభుత్వాలు పరిపాలన సాగించినప్పటికీ ఈ రహదారి అభివృద్ధికి ఏ ప్రభుత్వము కృషిచేసిన దాఖలాలు లేవు. చింతపల్లి, జీకే వీధి మండలాల మీదుగా ఈ ప్రధాన రహదారి గుండా ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి దారకొండ దారాలమ్మ ఆలయం, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక పుణ్యక్షేత్రం భద్రాచలం, ఒరిస్సా కు సంబంధించి చిత్రకొండ తదితర ప్రాంతాలకు ఈ రహదారి గుండానే ప్రయాణించవలసిన పరిస్థితి. అంతటి ప్రాశస్త్యం ఉన్న ఈ రహదారిని అటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. నాడు బ్రిటిష్ వారు నిర్మించిన ఈ ప్రధాన రహదారి స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడచినప్పటికీ అటు కేంద్ర ప్రభుత్వం గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ ఈ రహదారిని అభివృద్ధి చేయాలి అనే ఆలోచన చేయకపోవడం విడ్డూరం. ఈ రహదారి గుండా ప్రసిద్ధ ఆలయాలకు, పుణ్యక్షేత్రాలకు భక్తులు పోటెత్తుతున్న సందర్భంలో ఆర్టీసీ సర్వీసులతో పాటు అధిక సంఖ్యలో ప్రైవేటు వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణించవలసిన పరిస్థితి ఉంది. ఇటువంటి క్రమంలో ఈ ప్రధాన రహదారి సమస్యలతో సతమతమవుతూ ఇటు వాహనదారులకు, అటు ప్రయాణికులకు, ఆలయాలకు, పుణ్యక్షేత్రాలకు తరలివచ్చే భక్తులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి చింతపల్లి, సీలేరు ప్రధాన రహదారిని విస్తరించడం తో పాటు రహదారికి ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని వాహన చోదకులు, ప్రయాణికులు భక్తులు, ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కిడ్ని వ్యాధులతో వణుకుతున్న ఉద్దానం

విశాలాంధ్ర-పలాస : మూత్రపిండాల వ్యాధులతో ఉద్దాన ప్రాంతం వణుకుతోంది. అనేక మంది మృత్యువాత పడుతున్నా వీటి మూలాలు కనుగోన లేకపోతున్నారు. ఇప్పటికే ఈ వ్యాధులతో ఉద్దానంలో వందలాది మంది మృతి చెందుతున్నారు. సుమారు 40 ఏళ్ళుగా కిడ్నీవ్యాధి తీవ్రత తీర ప్రాంత గ్రామాల్లో విస్తరించినా దానిపై ఆధ్యయనం చేసిన వైద్యులు కిడ్నీవ్యాధికి గల కారణాలను వివరంగా చెప్ప లేకుండా దాట వేస్తూనే ఉన్నారు. వ్యాధి సోకిన వ్యక్తులు ముందుగా భయాందోళనలకు గురి కావడంతో మృత్యువు సులువుగా వారిని కబళించేస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇచ్చాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస, పలాస, వజ్రపుకొత్తూరు, నందిగాం తదితర మండలాల్లో ఉన్నప్పటికీ కవిటి, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల్లో అధికంగా కిడ్నీ వ్యాధులు విస్తరించి ఆయా మండలాలోని అనేక మంది పిట్టల్లా రాలి పోతున్నారు. ఉద్దానంలో కిడ్ని వ్యాధులతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. డయాలసిస్ కోసం గతంలో దూర ప్రాంతాలకు వెళ్తున్న వ్యాధిగ్రస్తులను ఉపసమనం కలిగించేందుకు గత వైసీపీ ప్రభుత్వం పలాసలో 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మించడంతో కొంత వరకు రోగులకు ఊరట నిచ్చింది. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పలాసలో 200 పడకలతో కిడ్నీ పరిశోధన కేంద్రంను ప్రారంభించడంతో రోగులు కిడ్నీ ఆసుపత్రిలోనే డయాలసీస్ చేసుకుంటున్నారు. ఈ ఆసుపత్రిలో ఇంకా పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో కేవలం డయాలసీస్‌కే పరిమితమైందని నూతన ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తరువాత పరిశోధన కేంద్రంనకు అవసరమైన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించేందుకు చర్యలు తీసుకుంటారని కిడ్నీవ్యాధిగ్రస్తులు ఎదురు చూస్తున్నారు. అయితే కిడ్ని వ్యాధి వ్యాప్తి చెందే కారణాలను అన్వేషించేందుకు గతంలో చెన్నై, అమెరికా, నేపాల్, హైదరాబాద్, విశాఖపట్టణం నుండి వైద్య బృందాలు ఉద్దాన ప్రాంతానికి వచ్చి కిడ్ని వ్యాధిగ్రస్తుల రక్త నమూనాలు, మూత్ర నమూనాలు, మంచినీటి నమూనాలు సేకరించినా అసలు వ్యాధికి గల కారణాలు ఏమిటో తెలియజేయడంలో ఏ వైద్య బృందం కూడా సఫలీకృతం కాలేదు. ఇప్పటికీ ఈ ప్రాంతంలో పలు మార్లు వైద్య బృందాలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా రోగుల ఆహారపు అలవాట్లను పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే ఉద్దాన తీర ప్రాంతంలో మత్స్యకారులు అధికంగా ఉప్పు చేపలు తినడం, జీడి మామిడి తోటలకు అనేక రకాల పురుగుల మందులు వాడకం చేయడంతో ఈ వ్యాధులు వస్తున్నాయని మొదట్లో ప్రజలు భావించినా మరో ప్రక్క కలుషితమైన నీరు వాడకంతో కూడా ఈ వ్యాధులు సంక్రమిస్తున్నాయని చెబుతున్నారు. ఉద్దానంలో ఏ పల్లెను కదిపినా కిడ్ని వ్యాధిగ్రస్తుల కథలు విన్పిస్తున్నాయి. పలాస నియోజక వర్గంలోని బాతుపురం, బైపల్లి, అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు, మాకన్నపల్లి, గురుదాసుపురం, బొడ్డపాడు గ్రామాలకు చెందిన కిడ్ని వ్యాధిగ్రస్తులు చికిత్సలు పొందుతున్నారు. కిడ్ని వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది లేని పోని అపోహాలకు గురై మృత్యువాత పడుతున్నారు. ఉద్దానంలో వేలాది మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉండగా కేవలం వందల సంఖ్యలో వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందజేస్తూ చేతులు దులుపుకుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడే ప్రభుత్వం స్పందించి కిడ్ని వ్యాధి నిర్మూలనకు, భవిషత్ తరాలు ఈ వ్యాధికి గురి కాకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-అరసవల్లి: గతంలో నాయకులకంటే మెరుగైన పాలన అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల గడువు ముగిసిన నేపథ్యంలో కూటమి ఘన విజయాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో మహనీయుల సంస్మరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్ కూడలిలో వున్న టీడీపీ వ్యవస్థాపకులు, ఆంధ్రుల ఆరాధ్యదైవం అన్న నందమూరి తారకరామారావు, జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిన కేంద్ర మాజి మంత్రి కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహాలతో పాటు మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆంధవరపు వరం, నాటితరం నాయకులు బొడ్డేపల్లి రాజగోపాలరావు, గొర్లె శ్రీరాములు నాయుడు విగ్రహాలకు టీడీపీ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తొలుత తనను తొలిసారిగా ఎమ్మెల్యే గా గెలిపించిన చిక్కోలుగడ్డను ముద్దాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కూటమికి పట్టం కట్టిన ప్రజలకు, నియోజకవర్గంలో తనకు చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో ఆదిక్యతను అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజవిజయమని అభివర్ణించిన అయన, విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి తరుణంలో పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌ను, జిల్లా అభివృద్ధికి కృషి చేసున్న నాయకులను స్మరించు కుంటున్నామని, వారిని ఆదర్శంగా తీసుకుని అంతకు మించిన పాలన అందించడమే తన లక్ష్యమని శంకర్ స్పష్టం చేసారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నిలిపేందుకు ఎంపీ రామ్మోహన్ నాయుడుతో కలసి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు, మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ పైడిశెట్టి జయంతి, వరం తనయులు ఆంధవరపు ప్రసాద్. ఆంధవరపు సంతోష్, నగరపార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, తెలుగుదేశం పార్టీ కవ్వడి సుశీల, వివిధ విభాగాల నాయకులు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు, అభిమానులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సహజం, సంయమనం పాటించండి

- తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి
- సార్వత్రిక ఎన్నికలలో శ్రమించి, సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-చింతపల్లి : రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, తెలుగుదేశం మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. ఎన్డీఏ కూటమి మిత్రపక్షాల అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మద్దతు తెలియజేసిన బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు పాడేరు నియోజకవర్గం లో సుమారు 50 వేల ఓటర్లు తనకు మద్దతు పలికారని, గెలుపు ఓటమి అన్నది రాజకీయంలో సహజమన్నారు. దానిని పరిగణన లోనికి తీసుకోకుండా రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులలో ఉన్నా, తనకు సమాచారం అందిస్తే సకాలంలో స్పందించి ప్రజా సమస్యలు పరిష్కారంలో చొరవ చూపుతానన్నారు. కేంద్ర రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమి (బిజెపి టిడిపి) అధికారంలో ఉన్నందున నియోజకవర్గంలో ఎటువంటి సమస్య ఎదురైనా ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఆమె ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తన విజయమే లక్ష్యంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో గెలుపొందిన ఎంపీలు, ఎమ్మెల్యే లకు ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

బేబీనాయన, సుజయ్ నాయనలను కలిసిన మజ్జి బ్రదర్స్



విశాలాంధ్ర-పార్వతీపురం : బొబ్బిలి టిడిపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యేగా గెలిచిన బేబీ నాయనను, అతని సోదరుడు మాజీ మంత్రి సుజయ్ నాయనను పార్వతీపురం పట్టణమునకు చెందిన టిడిపి నేతలు మజ్జి సోదరులు రాజా రమేష్ కృష్ణమోహన్ వెంకటేష్ లు కలిసి అభినందనలు తెలిపారు. బేబీనాయనకు మంత్రి పదవి రావాలని వారు ఆకాంక్షించారు.

న్యాయవాది వృత్తి నుంచి పాడేరు శాసనసభ్యునిగా ఎన్నికైన విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-చింతపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా కూటమి గాలి వీచినా పాడేరు నియోజకవర్గంలో శాసనసభ్యునిగా వైకాపా అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు విజయం సాధించారు. జీ. మాడుగుల మండలం మారుమూల గ్రామమైన కిల్లంకోట గ్రామానికి చెందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఎంఏ, ఎల్ఎల్బీ విద్యనభ్యసించి కొంతకాలం న్యాయవాది వృత్తిలో కొనసాగారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో 2019 ఎన్నికలకు ముందు వైకాపా తీర్థం పుచ్చుకుని, పాడేరు నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యునిగా సేవలు అందించారు. ఆయన సతీమణి జీకే వీధి జడ్పిటిసి సభ్యురాలుగా ఉన్నారు. 2019లో పాడేరు అసెంబ్లీ టికెట్ ఆశించిన తనకు సమీకరణాలలో భాగంగా ఎమ్మెల్యే టికెట్ రాలేదు. 2019లో కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి ని పాడేరు నియోజకవర్గ అభ్యర్థిత్వం వరించింది. ఆ ఎన్నికలలో ఆమె విజయం సాధించడంతో అప్పటినుండి పార్టీ బలోపేతానికై కృషిచేసిన విశ్వేశ్వర రాజుకు 2024 సార్వత్రిక ఎన్నికలలో పాడేరు శాసనసభ అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ అధినేత ఖరారు చేశారు. అప్పటినుండి పాడేరు నియోజకవర్గం లో హ్యాట్రిక్ విజయం నమోదు చేసేందుకు పార్టీ శ్రేణులతో కలిసి అహర్నిశలు శ్రమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి హవాలో వైసీపీకి తీరని నష్టం జరిగినప్పటికీ మన్య ప్రాంతంలోని పాడేరు సహా అరకు శాసనసభ స్థానాలతో పాటు అరకు పార్లమెంటు స్థానాన్ని వైకాపా కైవసం చేసుకోవడం శుభ పరిణామంగా వైకాపాశ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్లు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాలలో 7,8,9 తరగతుల మిగుల సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం ఈశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 15వ తేదీన వ్రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్లైన్లో దరఖాస్తు చేయని వారు పాఠశాలలో దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. మార్కుల మెరిట్, రోస్టర్ విధానం ఆధారంగా విద్యార్థులకు మిగులు సీట్లను కేటాయించబడతాయని ప్రిన్సిపల్ ఎం ఈశ్వరరావు తెలిపారు.

కొనసాగిన ఎమ్మెల్యే థాంక్స్ గివింగ్ యాత్ర

విశాలాంధ్ర-అరసవల్లి: తనకు భారీ విజయాన్ని అందజేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఎమ్మెల్యే గొండు శంకర్ చేపట్టిన కార్యక్రమం థాంక్స్ గివింగ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులతో కలసి గొండు శంకర్ గురువారం ఉదయం స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియం, పి ఎస్. ఎన్. ఎం. హెచ్. స్కూల్ లను సందర్శించి వాకర్స్ తో మాట్లాడారు. తన భారీ విజయానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విచ్చేసినా తనను ఆదరించడంతో పాటు ఎన్నికల్లో భారీ మెజారిటీని అందించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వాకర్స్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై వారికి వున్న నమ్మకాన్ని వమ్ము కానీయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఇంచార్జిలు, అనుబంధ విభాగాలా నాయకులు పాల్గొన్నారు.

కూటమి నాయకులకు అభినందనలు తెలియజేసిన లోల్ల రాజేష్

విశాలాంధ్ర-కవిటి : సార్వత్రిక ఎన్నికలలో అఖండ మెజారిటీ సొంతం చేసుకున్న కూటమి నాయకులకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లొల్ల రాజేష్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిటిలో రాజేష్ నివాసం వద్ద జనసేన వీర మహిళలతో కలిసి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు లొల్ల రాజేష్ అభినందనలు తెలియజేశారు.

సిక్కోలులో బిజెపి సంబరాలు..

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎన్డీఏ పక్ష నాయకుడు గా ఎన్నుకున్న సందర్భంగా శ్రీకాకుళం పార్లమెంటు జిల్లా శాఖ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగింది. టపాసులు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. శుక్రవారం ఉదయం ఢిల్లీ లోని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్టీల సభ్యులు సమావేశంలో నరేంద్ర మోడీ ను ఎన్డీయే నాయకుడి ఎన్నుకున్నారు. శ్రీకాకుళం భాజపా కార్యాలయం వద్ద సంబరాలు అనంతరం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మీడియా ను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమి పై గురుతరమైన పెట్టారు.. గొప్ప మెజారిటీ కట్ట బెట్టి మా బాధ్యతను మరింత గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రధాని నరేంద్ర మోడీ.. ముఖ్య మంత్రి చంద్ర బాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు జాగరూకత తో ప్రజా జనరంజక పాలన చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కూటమి సమిష్టిగా పని చేసి ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి సాధ్యం అని ప్రజలు ఇంత పెద్ద విజయాన్ని అందించారు అని బిర్లంగి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ నెల 9 న భారత ప్రధానిగా మూడో సారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జీ, చల్లా వేంకటేశ్వరరావు, శవ్వాన వేంకటేశ్వరరావు గొద్దు భాగ్యలక్ష్మి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యామిని, ఐటి ప్రముఖ రావాడ పురుషోత్తం, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సింగిపురపు వెంకట రమణ, మండల అధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, ఆరంగి తిరుపతి రావు, డివిఎస్ సోమేషన్, ఓబీసీ మొర్చా పొన్నాడ సంజీవ రావు, కోరాడ అప్పల రాజు, మాధవ్, మామిడి శ్రీకాంత్, ఆనంద్ , సాయి, పద్మావతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా జనసేనను మరింత బలోపేతం చేద్దాం

- భారతదేశ రాజకీయాల్లో జనసేన పార్టీ విజయం ఓ చరిత్ర
- పవన్ కళ్యాణ్ త్యాగమే వైసిపి విముక్తి ఆంధ్రప్రదేశ్ సాధ్యమైంది
- జనసేన పార్టీ విజయోత్సవ మహాసభలో ప్రచార కమిటీ ఉత్తరాంధ్ర సమన్వయ కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర-అరసవల్లి: సమిష్టిగా సాగుదాం జనసేన పార్టీని మరింత బలోపేతం చేద్దామని, ఈ విజయాన్ని బాధ్యతగా తీసుకొని ముందుకు సాగుదామని జనసేన పార్టీ ప్రచార కమిటీ ఉత్తరాంధ్ర సమన్వయ కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దానేటి శ్రీధర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో పవన్ కళ్యాణ్ చేపట్టబోయే ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రతి నియోజకవర్గ నుంచి బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని 80 అడుగుల రోడ్ లో ఉన్న బృందావనం హోటల్ లో జనసేన పార్టీ విజయోత్సవ ఉమ్మడి జిల్లా మహాసభను పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ రాజకీయాల్లోనే జనసేన పార్టీ సాధించిన విజయం ఓ చరిత్రని కొనియాడారు. పవన్ కళ్యాణ్ సాగించిన పోరాటం వల్లే కూటమి అభ్యర్థులు అందరూ అత్యధిక మెజార్టీలు సాధించడానికి సాధ్యమైందన్నారు. పవన్ కళ్యాణ్ చేసిన త్యాగం వల్లే కూటమికి గొప్ప విజయం వరించిందని పేర్కొన్నారు. వైసిపి విముక్తి ఆంధ్రప్రదేశ్ నినాదంతో ముందుకు సాగి వంద శాతం పవన్ కళ్యాణ్ సక్సెస్ అయ్యారని వివరించారు. ఎన్నికలకు వెళ్లే సమయంలో పది శాతం ఓటింగ్ ఉన్న జనసేన పార్టీకి లెక్కింపు అనంతరం 30 శాతానికి పెరిగిందని చెప్పారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఈ 30 శాతాన్ని 60 శాతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. పార్టీలో వర్గ విభేదాలకు గ్రూపులకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 2029 లో పవన్ కళ్యాణ్ ను సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జనసైనికులను కోరారు. పట్టుదల, అంకితభావంతో పనిచేసిన జనసేన నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులకు, వీర మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రతి నియోజకవర్గానికి బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు దానేటి శ్రీధర్ తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ గెలిచామనే గర్వం లేకుండా, దీనిని ప్రజలు అందించే ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని ఆ విధంగా జన సైనికులు పని చేయాలని కోరారు. ఈ విజయోత్సవ సభలో జనసేన నాయకులు దుర్యోధనరావు, బైపల్లి ఈశ్వరరావు, నియోజకవర్గ సమన్వయకర్తలు కోరాడ సర్వేశ్వరరావు, పేరాడ రామ్మోహన్రావు, కణితి కిరణ్, దుర్గారావు, దాసరి రాజు, ప్రవీణ్, జనసైనికులు పొగిరి సురేష్ బాబు, ధర్మాన సత్తిబాబు, పాత్రుని పాపారావు, భూపతి అర్జున్ కుమార్, అనిల్ కుమార్, బాడాన జనార్దన్ రావు, వైకుంతం, పూర్ణచందరరావు, కూరాకుల యాదవ్, సంతోష్ పండా, రాజేష్, హరి బెహరా, యూపీ రాజు, కోళ్ళ జయరాం, కొండ్రు వరప్రసాద్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శిలు, మండల స్థాయి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.